GV MALL shop & celebrate TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్ Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 113 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 3 + https:www.prajarepublic.com + వెల - 1/- | బుధవారం 27 నవంబర్ 2024

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# అదానీ వ్యవహారం

## .. పార్లమెంట్ లో కొనసాగుతోన్న వాయిదాల పర్వం



నేడు పార్లమెంట్ ఉభయ సభలు ప్రారంభమైన కాసేపటికే వాయిదా పడ్డాయి.

**దిల్లీ, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారం తిరిగి ప్రారంభమయ్యాయి. భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో అభియోగాలు నమోదైన వ్యవహారంపై చర్చ జరపాలని కాంగ్రెస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. దాంతో లోక్సభ అలా ప్రారంభమై.. మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభను కూడా చైర్మన్ జగదీప్ ధనడ్ 11.30 గంటల వరకు వాయిదా వేశారు. తర్వాత ఉభయ సభలు ప్రారంభమైనప్పటికీ.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో రేపటికి వాయిదా పడ్డాయి.

### సోషల్ మీడియాలో అసభ్య సందేశాలపై మాట్లాడిన కేంద్రమంత్రి

సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడి కోసం ఉన్న చట్టాలను ఉద్దేశించి కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడారు. "మన దేశ సంస్కృతికి, ఈ సామాజిక మాధ్యమ సంస్థలు చెందిన దేశాల సంస్కృతికి తేడా ఉంది. అందుకే ఈ సందేశాలకు సంబంధించిన అంశాన్ని స్టాండింగ్ కమిటీ పరిశీలించి, కఠిన చట్టాలు ఏర్పాటుకు సహకరించాలని కోరుతున్నా" అని అన్నారు.

### అదానీని అరెస్టు చేయాలి: రాహుల్ గాంధీ

ఈ పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న ఆరోపణలపై ఎంతోమందిని అరెస్టు చేస్తున్నారని, వేల కోట్ల రూపాయల కుంభకోణం వ్యవహారంలో అదానీని జైలులో పెట్టాలన్నారు. మోదీ ప్రభుత్వం ఆయన్ను రక్షిస్తోందని విమర్శలు గుప్పించారు. దీనిపై భాజపా కౌంటర్ ఇచ్చింది. జార్జి సోరోస్ స్క్రిప్ట్ ఇక్కడ అమలుచేస్తున్నారని విమర్శలు తోసిపుచ్చింది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్, రాక్ఫెల్లర్స్ బ్రదర్స్ వంటి దిగ్గజాలతో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ పరిశోధనాత్మక కథనాలు వెలువరిస్తుంటుంది. గతంలో అదానీ గ్రూప్పై ఓ సంచలన కథనం వెలువరించింది.

# ప్రధాని మోదీతో పవన్ కల్యాణ్ భేటీ

**దిల్లీ, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ భేటీ అయ్యారు. పార్లమెంటు భవనంలోని ప్రధానమంత్రి కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆ పథకం కాలపరిమితిని పొడిగించాల్సిన అంశాలపై మోదీతో చర్చించారు. అంతకుముందు కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ను పవన్కల్యాణ్ కలిశారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీలో ప్రధాని, ఇంతమంది కేంద్రమంత్రులతో ఆయన భేటీ కావడం ఇదే తొలిసారి. మరోవైపు పవన్ను భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిశారు.





# ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధమా?

## : ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కాంగ్రెస్ పాలన తీరు, తీసుకుంటున్న నిర్ణయాలు భారాస అడుగుజాడల్లోనే వెళు న్నట్లు కనిపిస్తోందని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.



**హైదరాబాద్, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** కాంగ్రెస్ పాలన తీరు, తీసుకుంటున్న నిర్ణయాలు భారాస అడుగుజాడల్లోనే వెళ్తున్నట్లు కనిపిస్తోందని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస సకల జనుల సర్వే అంటే.. కాంగ్రెస్ సమగ్ర కుల గణన అంటోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ఫోన్ ట్యాపింగ్ కేసులో దోషులను జైలుకు పంపుతామన్నారని.. ఏమైందని ప్రశ్నించారు. అప్పులు తేవడంలో భారాస పంథాలోనే కాంగ్రెస్ సర్కారు పయనిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వ మూసీ ప్రణాళికనే.. ప్రస్తుత సర్కార్ అమలు చేస్తోందని చెప్పారు."భారాస తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. రెండు పార్టీల నాటకాలను బట్టబయలు చేస్తాం. అక్రమ నిర్మాణం పేరుతో అయ్యప్ప సొసైటీ కట్టడాలను కేసీఆర్ ప్రభుత్వం వేగంగా కూల్చేసింది. ఆ తర్వాత అన్నీ సక్రమం అయిపోయాయి. రేవంత్రెడ్డి కూడా హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలను కూల్చుతామంటున్నారు. రాహుల్ గాంధీకి ఎడమ కన్ను కేసీఆర్, కుడి కన్ను రేవంత్ రెడ్డి. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన వంద కోట్లను తిరస్కరించిన సీఎం.. కాళేశ్వరం కొట్టుకుపోవడానికి కారణమైన గుత్తేదారు విరాళాలు ఎందుకు తిరిగి ఇవ్వలేదు?. 6 మోసాలు.. 66 అబద్ధాలతో టైంపాస్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. ఇందిరమ్మ రాజ్యం అంటే దోచుకోవడం, దాచుకోవడమా? కాంగ్రెస్ పాలనలో అత్యాచారాలు, హత్యలు పెరిగాయి. ఏడాది పరిపాలనపై కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు సిద్ధమా?" అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు.

# కూటమి నేతల మధ్య ఫ్లైయాష్ వివాదం

## ..సీఎం చంద్రబాబు సీరియస్

వైఎస్ఆర్ జిల్లా ఆర్టీపీపీ (రాయలసీమ థర్మల్ పవర్ప్లాంట్) ఫ్లైయాష్ వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది.

**అమరావతి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ఆర్ జిల్లా ఆర్టీపీపీ (రాయలసీమ థర్మల్ పవర్ప్లాంట్) ఫ్లైయాష్ వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. కూటమి నేతలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా నేత, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్రెడ్డి, భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంవో, జిల్లా అధికారులతో చంద్రబాబు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఇదీ చదవండి: ఫ్లైయాష్ కోసం కూటమి నేతల మధ్య పోటాపోటీ.ఈ వివాదం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని.. కఠినంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. మొత్తం ఘటనపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.



# సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు.. కాపాడిన అధికారులు

**తిరుపతి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** సముద్రంలో చిక్కుకున్న 9 మంది మత్స్యకారులను అధికారులు సురక్షితంగా కాపాడారు.నెల్లూరు జిల్లాకు చెందిన తొమ్మిది మంది మత్స్యకారులు మెకనైజ్డ్ బోట్లో మంగళవారం చేపల వేటకు వెళ్లారు. వాకాడు మండలంలోని వైటీ కుప్పానికి సముద్రంలో 14కిలో మీటర్ల దూరంలో వీరి బోట్ ఇంజిన్ మరమ్మతులకు గురైంది. దీంతో బోట్లో ఉన్న జాలర్ల నుంచి అందిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ విషయం తెలపగా ఆయన వెంటనే స్పందించారు. ఉన్నతాధికారులతో సంప్రదించి నేవీ, కోస్ట్ గార్డ్ అధికారులతో కలిసి పెద్ద పడవల సాయంతో సముద్రంలో చిక్కుకున్న 9మంది జాలర్లతో కూడిన బోటును బుధవారం కృష్ణపట్నం పోర్టు వద్దకు చేర్చారు. ప్రమాదం నుంచి బయటపడిన మత్స్యకారులు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# థాయ్ లాండ్ నుంచి విశాఖకు అత్యంత ప్రమాదకరమైన బల్లులు

అక్రమంగా తరలిస్తున్న అత్యంత ప్రమాదకరమైన బల్లులను విశాఖ విమానాశ్రయంలో కస్టమ్స్, డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు.




**విశాఖపట్నం, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న అత్యంత ప్రమాదకరమైన బల్లులను విశాఖ విమానాశ్రయంలో కస్టమ్స్, డీఆర్ ఐ అధికారులు పట్టుకున్నారు. నీలిరంగు నాలుక కలిగిన బల్లులు 3, వెస్ట్రన్ బల్లులు మూడింటిని స్వాధీనం చేసుకున్నారు. థాయ్లాండ్ నుంచి భారత్కు అక్రమంగా వీటిని తీసుకొచ్చినట్టు అధికారులు గుర్తించారు. డీఆర్ఎ, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో వీటిని గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బల్లులను డీఆర్ఎ అధికారులు ఎయిరోపోర్టు పోలీసులకు అప్పగించారు.

# నన్ను హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయం: రఘురామ

సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్పాల్ అరెస్టును ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు స్వాగతించారు.

**అమరావతి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్పాల్ అరెస్టును ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజుస్వాగతించారు. కస్టడీలో తనను హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలన్నారు.రఘురామకృష్ణ రాజును కస్టడీలో వేధించిన కేసులో విజయ్పాల్ను మంగళవారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆయన బెయిల్ పిటిషన్ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. మంగళవారం రాత్రి నుంచి విజయ్పాల్ ఒంగోలు తాలుకా పోలీసు స్టేషన్లో ఉన్నారు. ఆయన్ను నేడు గుంటూరు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నగరపాలెం పోలీసు స్టేషన్కు ఆయన్ను తీసుకురానున్నారు. గుంటూరు కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.



# బంగ్లాదేశ్ లో చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ .. స్పందించిన పవన్ కల్యాణ్

బంగ్లాదేశ్ లో ఇస్కాన్ ప్రచారకులు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** బంగ్లాదేశ్లో ఇస్కాన్ ప్రచారకులు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు ఏపీ డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ ఖండించారు. దీనిపై కలసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు. ఈ మేరకు పవన్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు తమను తీవ్రంగా కలచివేస్తోందని పేర్కొన్నారు. హిందువులపై అఘాయిత్యాలను ఆపాలని బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్కు విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ ఏర్పాటు కోసం భారత సైన్యం రక్తం చిందించిందని.. దేశ వనరులు ఖర్చవడంతో పాటు మన ఆర్మీ జవాన్లు ప్రాణాలు కోల్పోయారని పవన్ పేర్కొన్నారు.

### అదానీ అంశంపై క్యాబినెట్లో చర్చించి నిర్ణయం

మరోవైపు ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ మీడియాతో మాట్లాడారు. జగన్కు అదానీ ముడుపుల అంశంపై క్యాబినెట్లో చర్చించి పవన్ అన్నారు. పట్టుబడిన ఎర్రచందనం



నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వంలో చాలా అవకతవకలు జరిగాయని.. అన్ని అంశాలను పూర్తిగా పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని చెప్పారు. పక్క రాష్ట్రాల్లో పట్టుబడిన ఎర్రచందనంపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని విక్రయంలో వాటా పైనా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నోడల్ ఏజెన్సీపై గత ప్రభుత్వం ముందుకు వెళ్లలేదన్నారు.

### ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విడో విధానం మేలు

దిల్లీ పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ను కలిశారు. ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగిల్ విండో విధానానికి మార్చాలని ఆయన్ను కోరారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని తెలియజేశారు. ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ కట్టడి, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుందని పవన్ చెప్పారు. ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్గా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# స్థానికుల ఆందోళన
## .. ఇథనాల్ పరిశ్రమ పనులకు బ్రేక్



నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాల్సిందిగా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమ వద్దంటూ కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న గ్రామస్థులతో ఆయన చర్చించారు.

దిలావర్పూర్, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాల్సిందిగా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమ వద్దంటూ కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న గ్రామస్థులతో ఆమె చర్చించారు. మంగళవారం నాటి ఘటనపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్థులకు తెలిపారు. పరిశ్రమ పనులు నిలిపివేయాల్సిందిగా తాజాగా ఆమె ఆదేశాలు జారీ చేశారు.దిలావర్పూర్ ఇథనాల్ పరిశ్రమ అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన అనుమతులు పునఃసమీక్షించాలని నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకునేందుకు పరిశీలిస్తోంది. అవసం-మైతే ఇథనాల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# సరోగసీ కోసం వచ్చిన మహిళకు లైంగిక వేధింపులు
## .. భవనం పైనుంచి దూకి మృతి



సరోగసీ కోసం వచ్చిన మహిళ.. ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడంతో భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన హైదరాబాద్ లోని రాయదుర్గం పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది.

రాయదుర్గం (హైదరాబాద్), నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): సరోగసీ కోసం వచ్చిన మహిళ.. ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడంతో భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన హైదరాబాద్లోని రాయదుర్గం పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గం మై హెూమ్ భూజా అపార్ట్మెంట్స్ 9వ అంతస్తులో రాజేశ్బాబు (54) నివసిస్తున్నారు. సందీప్ అనే వ్యక్తి ద్వారా గత నెల 24న ఒడిశా నుంచి ఓ మహిళను సరోగసీ కోసం తీసుకొచ్చారు. నెలరోజులుగా ఆమెను బయటకు వెళ్లనీయకుండా రాజేశ్ తన ఫ్లాట్లోనే నిర్బంధించాడు. మహిళ వెంట వచ్చిన ఆమె భర్తకు అదే అపార్ట్మెంట్లో మరో ఫ్లాట్ కేటాయించాడు. ఈ క్రమంలో సదరు మహిళపై రాజేశ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. కనీసం భర్తతో కూడా మాట్లాడనివ్వకుండా దూరంగా ఉంచాడు. రాజేశ్ వేధింపులు భరించలేక సోమవారం అర్ధరాత్రి ఆమె ఆ భవనం పైనుంచి కిందికి దూకి మృతిచెందింది. మహిళ భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మెప్మా బజార్ ను పరిశీలించిన ఎమ్మెల్యే



ఎమ్మిగనూరు పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) బజారు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి పరిశీలించారు.

ఎమ్మిగనూరు , నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): ఎమ్మిగనూరు పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) బజార్ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డి పరిశీలించారు. పొదుపు సంఘాల మహిళలు చేసిన వస్తువులను వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొదుపు సంఘాల సృష్టికర్త సీఎం నారాచంద్రబాబు అని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు పెంచి వెసులుబాటు కల్పించారన్నారు. త్వరలోనే ఎమ్మిగనూరులో మెప్మా బజార్ తోపాటు మెప్మా సూపర్ మార్కెట్ను ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ చేపడతామన్నారు. పొదుపు సంఘాల మహిళలు చేస్తున్న వస్తువులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు తయారు చేసిన వస్తువులను మెప్మా బజార్లో అందుబాటులోకి తెచ్చారని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మెప్మా సిబ్బంది జయవర్ధన్, పొదుపు సంఘాల మహిళలు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

## రామంతాపూర్ పరిధిలోని ఓ ఇంట్లో అగ్నిప్రమాదం.. 9 బైక్ లు దగ్ధం

హైదరాబాద్ , నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): నగరంలోని రామంతాపూర్ పరిధి వివేక్ నగర్ లోని ఓ ఇంట్లో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బ్యాటరీ బైక్ పేలి భారీగా మంటలు వ్యాపించినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంటల తాకిడికి పార్కింగ్లో ఉన్న మరో ఎనిమిది బైక్లు దగ్ధమయ్యాయి. పార్కింగ్లో మొత్తం రెండు బ్యాటరీ బైక్ లు, ఏడు ఇతర ద్విచక్ర వాహనాలున్నట్లు గుర్తించారు. మంటలను స్థానికులు అదుపు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ
## మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి పేషీ కార్యాలయం

మైనారిటీ విద్యార్థులకు డిఎస్ సి -2024 కు ఉచిత కోచింగ్ మైనారిటీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అమలు చేస్తున్నదని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీ ఎస్ సి -2024 ను కూటమి ప్రభుత్వం నిర్వహించబోతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్ సి కి హాజరయ్యే రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బి సి -సి ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు తదితరులుకు ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్ను అందించడానికి అర్హులైన సంస్థలు మరియు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట్రంలోని ఆసక్తిగల సంస్థలు, అభ్యర్థులు వెబ్సైట్:పోర్టల్ ద్వారా లేదా డైరెక్టర్ కార్యాలయం, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ-520012కి 10/12/2024న లేదా అంతకు ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర ముఖ్య వివరాలు తెలుసుకొనుటకు 0866-2970567 ఈ -మెయిల్ ఐడి: సంప్రదించవచ్చునని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# పిట్టలవాడలో మూడు ద్విచక్రవాహనాలు దగ్ధం



ఆదిలాబాద్ పట్టణం మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టలవాడలో మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి.

ఆదిలాబాద్ , నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): ఆదిలాబాద్ పట్టణం మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టలవాడలో మూడు ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. పెందూరు సాయి ప్రసాద్ అనే వ్యక్తి ఇంట్లో అద్దెకుంటున్న వారు తమ వాహనాలను ఇంటి ఎదుట పార్క్ చేసిన వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. గమనించిన స్థానికులు ప్రమాదంపై డయల్ 100కు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపుచేశారు. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న వివరాలు తెలియ రాలేదు.

# ఫ్లైయాష్ కోసం కూటమి నేతల మధ్య పోటాపోటీ
## .. ఆర్టీపీపీ వద్ద మోహరించిన పోలీసులు



వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల మండలం ఆర్టీపీపీ (రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు) వద్ద పోలీసులు మోహరించారు.

ఎర్రగుంట్ల , నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): వైఎస్సార్ జిల్లా ఎర్రగుంట్ల మండలం ఆర్టీపీపీ (రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు) వద్ద పోలీసులు మోహరించారు. ఫ్లైయాష్ కోసం జమ్మలమడుగు, తాడిపత్రి కూటమి నేతల మధ్య పోటాపోటీ నెలకొంది. తాడిపత్రి నుంచి వచ్చే లారీలను ఆర్టీపీపీ వద్ద అడ్డుకుంటున్నారన్న సమాచారంతో పోలీసులు మోహరించారు. ఈక్రమంలో ఇటీవల వైఎస్ఆర్ జిల్లా ఎస్పీకి జేసీ ప్రభాకర్రెడ్డి రాసిన లేఖతో ఉత్కంఠ నెలకొంది. ఆర్టీపీపీ ఉచిత బూడిద కోసం రెండు నియోజకవర్గాల నేతల మధ్య పోటాపోటీ నెలకొంది. కొండాపురం, ముద్దనూరు, తాళ్ల పొద్దుటూరు ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు.

**అసలేం జరిగిందంటే..** గత వైకాపా ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్రెడ్డి, పెద్దారెడ్డిలు సిమెంటు పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి పురపాలక సంఘం ఛైర్మన్ జేసీ ప్రభాకర్రెడ్డి వర్గీయులు బూడిద తోలుకోవడం ప్రారంభించారు. ఇటీవల ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అడ్డు చెప్పడంతో వివాదం ముదిరి పాకాన పడింది. ఆదినారాయణ రెడ్డి వర్గీయులు సరఫరా చేసే బూడిదను తాడిపత్రి పరిసరాల్లోని సిమెంటు పరిశ్రమలకు సరఫరా కాకుండా ప్రభాకర్రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో సరఫరా స్తంభించడంతో తాడిపత్రి నుంచి ప్రభాకర్రెడ్డి తన వర్గీయులతో ఆర్టీపీపీ వద్దకు మంగళవారం వస్తారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భారీగా ఆర్టీపీపీ, తాడిపత్రి మార్గంలో పోలీసు బలగాలను మోహరించారు. ప్రభాకర్రెడ్డి, ఆదినారాయణరెడ్డి వర్గీయులు తలపడే అవకాశం ఉండడంతో ఉదయం నుంచి రాత్రి వరకు నిఘా పెట్టారు. రెండు వర్గాలు రాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం తమ వాహనాలకు బూడిదను నింపకపోతే తాను ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతానంటూ వైఎస్ఆర్ ఎస్పీ విద్యాసాగర్నాయుడికి ప్రభాకర్రెడ్డి లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉత్కంఠ నెలకొంది.

# భారాస కాజేసిన భూముల వివరాలు బయటకు తీస్తాం
## : డిప్యూటీ సీఎం భట్టి

ధరణి పోర్టల్ను అడ్డు పెట్టుకొని భారాస నేతలు వేలాది ఎకరాల భూమిని కాజేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు.



హైదరాబాద్, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): ధరణి పోర్టల్ను అడ్డుపెట్టుకొని భారాస నేతలు వేలాది ఎకరాల భూమిని కాజేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. భారాస కాజేసిన భూముల వివరాలు బయటకు తీస్తామని స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు."రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. మంత్రివర్గ విస్త-రణపై పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. పసలేని విమర్శలతో ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. అభివృద్ధి చూసి ఓర్వలేక కొందరు కాకుల్లా అరుస్తున్నారు. హైడ్రా, మూసీ విషయంలో ఆలోచన చేశాకే ముందుకు పోతున్నాం. మూసీ విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకునేందుకు రుణ సదుపాయం కల్పిస్తాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# పరవాడ ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా
## .. విచారణకు ఆదేశం

అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని మరో పరిశ్రమ నుంచి విషవాయువు లీకై కార్మికుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది.



పరవాడ, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్ లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని మరో పరిశ్రమ నుంచి విషవాయువు లీకై కార్మికుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఠాగూర్ ల్యాబొరేటరీస్ కంపెనీలో మంగళవారం విషవాయువు లీకై 9 మంది కార్మికులు అస్వ-స్థతకు గురయ్యారు. వారిని గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఒడిశాకు చెందిన కార్మికుడు అమిత్(22) మృతి చెందాడని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని కార్మిక సంఘాలు తెలిపాయి.

**బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి: సీఎం చంద్రబాబు** మరో వైపు ఠాగూర్ ల్యాబొరేటరీస్ ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశా-రు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం చేయాలన్న ముఖ్యమంత్రి... బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు.

**ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజ్ సేకరిస్తున్నాం: కలెక్టర్** ఠాగూర్ ల్యాబ్స్ ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ నుంచి లిక్విడ్ హెచ్సీఎల్ లీకైందని వెల్లడించారు. తొమ్మిది మంది కార్మికులకు శ్వాస, దగ్గు సమస్యలు వచ్చాయని తెలిపారు. అస్వస్థతకు గురైన వారిని గాజువాకలోని పవన్సాయి ఆసుపత్రికి, ముగ్గురిని విశాఖ షీలానగర్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు. చికిత్స పొందుతూ అమిత్ అనే కార్మికుడు మృతి చెందాడని, మరో ఇద్దరు కార్మికులకు వెంటిలేటర్పై చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ను ఆదేశించామని కలెక్టర్ వివరించారు. ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజ్ సేకరిస్తున్నామన్నారు.

# డిసెంబర్ 12న నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్
- టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి
- 12 విభాగాలలో పోటీలు



నంద్యాల, నవంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో డిసెంబర్ 12వ తేదీ నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో టోర్నమెంట్ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు,శాంతినికేతన్ విద్యాసంస్థల సలహాదారు సుధాకర్, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ 12వ తేదీన జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ యు ర్యాంకింగ్ టోర్నమెంట్ లో 12 వివిధ వయసు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందే వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్ర జట్టులో అవకాశం కల్పించబడుతుందన్నారు. ఈనెల 6వ తేదీ లోపు ఎంట్రీలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. వయసు ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలన్నారు. విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలు,పతకాలు అందజేయడం జరుగుతుందని,నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, నంద్యాల క్రీడా భారతి కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్



## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1888 : లోక్‌సభ మొదటి అధ్యక్షుడు జి.వి.మావలాంకర్ జననం (మ. 1956).
- 1907 : హిందీకవి, అమితాబ్ బచ్చన్ తండ్రి హరి వంశ రాయ్ బచ్చన్ జననం. (మ. 2003)
- 1935 : భారత క్రికెట్ క్రీడాకారుడు ప్రకాష్ భండారి జననం.
- 1940 : ప్రపంచ ప్రసిద్ధ సినిమా నటుడు బ్రూస్ లీ జననం (మ. 1973).
- 1953 : హిందీ సినిమా సంగీత దర్శకుడు బప్పీలహరి జననం.
- 1974 : కవి, పత్రికా సంపాదకుడు శీరిపి ఆంజనేయులు మరణం. (జ. 1861).
- 1986 : భారత క్రికెట్ క్రీడాకారుడు సురేష్ రైనా జననం. (చిత్రంలో)
- 2008 : భారతదేశ ఎనిమిదవ ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మరణం. (జ. 1931)


జి.వి.మావలాంకర్



హరి వంశ రాయ్ బచ్చన్


ప్రకాష్ భండారి


బ్రూస్ లీ


బప్పీలహరి


శీరిపి ఆంజనేయులు


సురేష్ రైనా


విశ్వనాథ్ ప్రతాప్ సింగ్

రిపబ్లిక్ స్పోర్ట్స్

# లఖ్ నవూ కెప్టెన్ గా రిషభ్ పంత్ కాదా? రేసులో ఎవరంటే?

**రిషబ్ పంత్ను లఖ్ నవ్ రూ.27 కోట్లకు దక్కించుకుంది. కానీ, కెప్టెన్గా ఎవరిని నియమిస్తారనేది ఆసక్తికరంగా మారింది.**

ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర వెచ్చించి మరీ రిషభ్ పంత్ను లఖ్నవూ సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. ఢిల్లీ సారథిగా బాధ్యతలు నిర్వర్తించిన అతడిని లఖ్ నవూ కెప్టెన్సీని అప్పగించేందుకే అంత మొత్తం పెట్టిందనే వాదనా ఉంది. ఎందుకంటే కేఎల్ రాహులు



అట్టిపెట్టుకోకపోవడం కూడా ఈ వాదనకు బలం చేకూర్చేదే. కానీ, మరో స్టార్ ఆటగాడు నికోలస్ పూరన్కు సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సోషల్ మీడియా వేదికగా చర్చ మొదలైంది. పూరన్ను ఎల్ఎస్ రూ.21 కోట్లకు అట్టిపెట్టుకొంది. మరోవైపు పంత్ను రూ.27 కోట్లకు దక్కించుకున్న సంగతి తెలిసిందే.

**లఖ్ నవూ షేర్ చేసిన వీడియోనే దానికి కారణం..**

తన జట్టును పరిచయం చేస్తూ లఖ్నవూ సూపర్ జెయింట్స్ ఓ వీడియోను నెట్టింట షేర్ చేసింది. అందులో మొదట నికోలస్ పూరన్ను చూపించింది. పూరన్కు సంబంధించిన స్లైడ్స్ను ప్రదర్శించింది. ఇక మార్క్రమ్, డేవిడ్ మిల్లర్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, రిషభ్ పంత్ను పరిచయం చేసింది. దీంతో నికోలస్కు జట్టు పగ్గాలు అప్పగిస్తారని అభిమానులూ చర్చించుకోవడం మొదలైంది. అయితే, భారీ మొత్తం వెచ్చించిన పంత్కే అవకాశం ఇస్తారనే వారూ లేకపోలేదు.

**అందుకే తీసుకోలేకపోయాం: దిల్లీ సహాయజమాని పార్థ్ జిందాల్**

"భారత క్రికెట్లో సౌరభ్ గంగూలీ తర్వాత నాకిష్టమైన క్రికెటర్ పంత్. అతడితో నాకు భావోద్వేగమైన ఎటాచ్మెంట్ ఉంది. ఈసారి మేం నాకిష్టమైన క్రికెటర్ను మిస్ చేసుకున్నాం. అయితే, ఆక్షన్లో మేం తీసుకున్న క్రికెటర్లపై సంతోషంగానే ఉన్నా. రైట్ టు మ్యాచ్ ద్వారానైనా పంత్ను తీసుకుందామని భావించాం. కానీ, రూ.27 కోట్లకు వెళ్లడంతో మా ప్రణాళికలు ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్తాయని అనిపించింది. మా ఓనర్షిప్నకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఏం నిర్ణయం తీసుకున్నా కలసికట్టుగా ఉంటుంది. రిషబ్ పంత్ గురించి చాలా చర్చించాం. అతడు గత సీజన్లో లో ఉన్నాడా? లేదా? అనేది పట్టింపే కాదు. దిల్లీకి వచ్చినప్పుడు అతడు కుర్రాడే. మేం మొదట అవకాశం ఇచ్చాం. పంత్ ఢిల్లీతో ఉండకూడదని అనుకున్నాడు. మేం అతడి నిర్ణయాన్ని గౌరవిస్తాం. వేలంలో తీసుకోవాలని ప్రయత్నించినా.. ధర వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో వీలుపడలేదు" అని పార్థ్ వెల్లడించాడు.

# నాగచైతన్య - శోభితా ధూళిపాళ్ల - పెళ్లి.. ఆ వార్తల్లో నిజం లేదు

**నటుడు నాగచైతన్య - శోభితా ధూళిపాళ్ల పెళ్లికి సంబంధించి ఆన్లైన్లో వైరల్గా మారిన ఓ వార్తపై టీమ్ స్పందించింది. అందులో నిజం లేదని చెప్పింది.**



నటుడు నాగచైతన్య శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్నారు. మరో వారం రోజుల్లో వీరి వివాహం జరగనుంది. ఇదిలాఉండగా, ఈ పెళ్లిని డాక్యుమెంటరీ రూపంలో విడుదల చేయనున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. సోషల్మీడియాలో వైరల్గా మారిన ఈ కథనాలపై ఆయన టీమ్ స్పందించింది. ఆ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పింది. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సింపుల్గా పెళ్లి తంతు నిర్వహించాలనే ఉద్దేశంలో కొత్త జంట ఉందని తెలిపింది.డిసెంబర్ 4న నాగచైతన్య శోభిత వివాహం జరగనుంది. అక్కినేని కుటుంబం సెంటిమెంట్గా భావించే హైదరాబాద్లోని అన్నపూర్ణ స్టూడియోస్లో ఈ పెళ్లి వేడుక జరగనుంది. స్టూడియోలోని తన తాతయ్య విగ్రహం ఎదురుగా శోభిత మెడలో తాను మూడుముళ్లు వేయనున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చైతన్య తెలిపారు. ఏయన్నార్ ఆశీస్సులు కొత్త జంటపై ఉండాలనే భావనతోనే ఇరు కుటుంబాల పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కుటుంబసభ్యులతోపాటు దాదాపు 300 మంది సన్నిహితులు, సినీ ప్రముఖులు ఈ వివాహానికి హాజరుకానున్నారు. సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పెళ్లి వేడుకను కొత్త జంట ఎంతో ప్రత్యేకంగా భావిస్తోంది. ఈక్రమంలోనే దానిని డాక్యుమెంటరీ రూపంలో అందించాలనుకున్నారని.. దీని హక్కులు సొంతం చేసుకోవడానికి నెటిక్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టిందని సోషల్ మీడియాలో కథనాలు చక్కర్లు కొట్టాయి. తాజాగా టీమ్ స్పందించడంతో ఆ కథనాలకు చెక్ పడినట్లు అయింది.కాబోయే సతీమణి శోభిత గురించి చైతన్య తొలిసారి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఆమెతో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా. తనతో నేనెంతగానో కనెక్ట్ అయ్యా. తను నన్ను బాగా అర్థం చేసుకుంది. నా జీవితంలో ఏర్పడిన శూన్యాన్ని తను పూడుస్తుందని. నమ్ముతున్నా" అని చెప్పారు. తాను కోరుకున్న ప్రేమను చైతన్యలో చూశానని గతంలో శోభిత తెలిపారు. ఆయనతో జీవితం అందంగా ఉంటుందని నిశ్చితార్థం తర్వాత వెల్లడించారు

# పెళ్లి వార్తల వేళ.. రిలేషన్ షిప్పై కీర్తిసురేశ్ అధికారిక ప్రకటన



తన రిలేషన్ షిప్ స్టేటస్పై నటి కీర్తి సురేశ్ అధికారిక ప్రకటన చేశారు. ఆంటోనీతో దిగిన ఫొటోని ఆమె ఇన్స్టాలో పంచుకున్నారు. దీపావళి వేడుకల్లో భాగంగా ఆయనతో కలిసి దిగిన ఫొటోని షేర్ చేస్తూ దాదాపు 15 ఏళ్ల తమ స్నేహబంధం ఇకపై జీవితాంతం కొనసాగనుందని తెలిపారు. దీనిపై పలువురు సెలబ్రిటీలు స్పందించారు. కంగ్రాట్స్ తెలుపుతున్నారు. ఈ పోస్టు నటి రాశీఖన్నా స్పందిస్తూ.. "మేము ఇప్పుడే తెలుసుకున్నాం. కంగ్రాట్స్ లవ్' అని కామెంట్ పెట్టారు.'గీతాంజలి' అనే మలయాళీ సినిమాతో కీర్తిసురేశ్ నటిగా ఎంట్రీ ఇచ్చారు. 'నేను శైలజ'తో ఆమెతెలుగు తెరకు పరిచయమైన విషయం తెలిసిందే. తొలి చిత్రంతోనే తెలుగు ప్రేక్షకుల మదిగెలుచుకున్నారీ భామ. అనంతరం ఆమె తెలుగుతోపాటు, తమిళం, మలయాళంలో వరుససినిమాల్లో యాక్ట్ చేశారు. 'మహానటి'తో విజయాన్ని అందుకోవడమే కాకుండా.. ఉత్తమ నటిగాజాతీయ అవార్డునూ అందుకున్నారు. కెరీర్ పరంగా వరుస సినిమాల్లో నటిస్తోన్న ఆమె త్వరలోపెళ్లి చేసుకోనున్నారంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో వార్తలు వచ్చాయి. అయితే వాటిని ఆమెఖండించారు. తన స్నేహితుడు ఆంటోనీతో ఆమె ఏడడుగులు వేయనున్నారంటూ గత కొన్నిరోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇంజినీరింగ్ చదివిన ఆంటోనీ కొంతకాలంవిదేశాల్లో ఉద్యోగం చేశాడని.. ప్రస్తుతం అతనికి కేరళలో పలు వ్యాపారాలు ఉన్నాయని టాక్.కాలేజీ రోజుల నుంచి కీర్తి - ఆంటోనీ స్నేహితులని.. పెద్దల అంగీకారంతో పెళ్లిచేసుకుంటున్నారని వార్తలు వస్తోన్న తరుణంలో కీర్తి సురేశ్ ప్రకటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.కీర్తి సురేశ్ నటించిన 'రఘుతాత' ఇటీవల విడుదలై మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. ఇప్పుడామె 'రివాల్వర్ రీటా', 'బేబీ జాన్' చిత్రాల కోసం వర్క్ చేస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా నటిస్తోన్న 'బేబీ జాన్'తో కీర్తి బాలీవుడ్లోకి అడుగు పెడుతున్నారు. 'తేరీ' రీమేక్ గా ఇది సిద్ధమవుతోన్న విషయం తెలిసిందే.

రిపబ్లిక్ సినిమా CINEMA

# అజ్ఞాతంలోనే రాంగోపాల్ వర్మ .. ఆరు పోలీసు బృందాలతో గాలింపు

**సినీ దర్శకుడు రాంగోపాల్వర్మ రెండు రోజులుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన కోసం ఆరు పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళలో ఆర్జీవీ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.**




సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ రెండు రోజులుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన కోసం ఆరు పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళలో ఆర్జీవీ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఆయనపై తెలుగు రాష్ట్రాల్లో 9 కేసులు నమోదయ్యాయి. విచారణకు రాకుండా ఆయన అజ్ఞాతంలోకి వెళ్లడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్పై ఏపీ హైకోర్టులో విచారణ జరగనుంది. మరోవైపు తాను ఎక్కడికీ పారిపోలేదని మంగళవారం రాంగోపాల్ వర్మ వీడియో విడుదల చేశారు.ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులతోపాటు.. జనసేన అధినేత పవన్కల్యాణ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వర్మ ఎక్స్లో పోస్టులు పెట్టారంటూ ప్రకాశం జిల్లా మద్దిపాడు స్టేషన్లో కేసు నమోదైంది. మద్దిపాడు మండల తెదేపా కార్యదర్శి ఎం. రామలింగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు విచారణకు హాజరు కావాలంటూ ఆయనకు నోటీసులు అందజేశారు. వాటికి స్పందించకపోవడంతో ఆయన్ను అరెస్టు చేసేందుకు ఇటీవల హైదరాబాద్ లోని నివాసానికి వచ్చారు. అప్పటి నుంచి ఆర్జీవీ అజ్ఞాతంలో ఉన్నారు.

## ఫ్యాషన్

# పిల్లలు ఫుడ్ తినట్లేదని బాధపడుతున్నారా.. ఇలా చేస్తే ఇష్టంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టకుండా తింటారు

పుట్టిన పిల్లలకి తల్లిపాలు ఇస్తుంటారు. ఈ పాలు వారికి పోషకాహారం. ఎంతగా పాలు తాగితే అంతగా వారి ఆరోగ్యానికి మంచిది. అయితే, కొన్ని రోజులకి మెల్లిమెల్లిగా పాలు మాన్పించేస్తుంటారు. సాలిడ్ ఫుడ్ ఇస్తుంటారు.

పుట్టిన పిల్లలకి తల్లిపాలు ఇస్తుంటారు. ఈ పాలు వారికి పోషకాహారం. ఎంతగా పాలు తాగితే అంతగా వారి ఆరోగ్యానికి మంచిది. అయితే, కొన్ని రోజులకి మెల్లిమెల్లిగా పాలు మాన్పించేస్తుంటారు. సాలిడ్ ఫుడ్ ఇస్తుంటారు. అయినా పిల్లలు పాలు కావాలనే ఏడుస్తారు. ఎలాగోలా పిల్లల్ని పాలు మాన్పించేసి ఫుడ్ తినాలని చూస్తారు. అయితే, ఫుడ్ని పిల్లలు సరిగా తినరు. వారితో కడుపు నిండా తినేందుకు తల్లులు తంటాలు పడుతుంటారు.సాధారణంగా ఆరు నెలల తర్వాత పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇస్తారు. ఇందులో పోషకాహారం, త్వరగా జీర్ణమయ్యే ఆహారం ముందుగా ఇచ్చి. తర్వాత అన్నం లాంటివి మెల్లిమెల్లిగా తినిపిస్తారు. అయితే, తల్లులు మొదట్లో ఎంత ట్రై చేసినా పిల్లలు తినరు. వారికి తినిపించాలంటే ఓ పెద్ద టాస్క్ అనే చెప్పొచ్చు. అలా కాకుండా పిల్లలు హ్యాపీగా ఫుడ్ తినాలంటే తల్లులు ఎలాంటి ప్రయత్నాలు చేయాలో చూడండి.

### పోషకాహారం..



పిల్లలు ప్రతి విషయాన్ని మన దగ్గర్నుంచే నేర్చుకుంటారు. కాబట్టి, హెల్దీ ఫుడ్ తినేలా ఏం తినాలో మీరు తింటూ వారికి చూపించండి. దీంతో ఫుడ్ని తినడానికి పిల్లలు ఇష్టపడతారు. అదే విధంగా, ఇక్కడ పరిమాణం ముఖ్యం కాదు. మీరు వారికి ఇచ్చే పోషకాహారం ముఖ్యం. తక్కువ ఫుడ్ అయినా పోషకాలు ఉండేలా చూడండి.

### గ్యాడ్జెట్స్ లేకుండా..



అన్నం తినేటప్పుడు హాయిగా తినాలి. అంతేకానీ, టీవీ, ఫోన్స్ చూస్తూ తింటే వారు సరిగా తినలేరు. కాబట్టి, అలా కాకుండా ఫుడ్ తినేటప్పుడు టీవీ ఆఫ్ చేసి తినేలా చూడండి. దీంతో వారు కడుపు నిండేలా హ్యాపీగా ఫుడ్ తినడానికి ట్రై చేస్తారు.

### బలవంతంగా వద్దు..



సాధారణంగా పిల్లల తల్లులు పిల్లల కడుపు ఎప్పుడూ నిండుగా ఉండాలని అవసరం ఉన్నా లేకపోయినా ఫుడ్ ఇస్తుంటారు. కానీ, అలా చేయొద్దు. వారు ఇష్టంగా తింటున్నారో లేదో చూడండి.అప్పుడే ఫుడ్ ఇవ్వండి. వారిచ్చే కొన్ని ఎక్స్‌ప్రెషన్స్‌తో ఫుడ్ వారు ఇష్టంగా తింటున్నారో లేదో తెలుసుకోండి.



### టైమింగ్స్..



పిల్లలు తినడానికి రోజుకి ఓ టైమ్‌ని సెట్ చేయండి. ఆ టైమ్ మారకుండా చూడండి. రోజూ అదే టైమ్‌కి పిల్లలకి ఫుడ్ అలవాటు అయ్యేలా ట్రై చేయండి. దీంతో మనం అలర్ట్ కాకపోయినా పిల్లలు అలర్ట్ అవుతారు. ఫుడ్ తింటారు. కాబట్టి, టైమింగ్‌ని ఫిక్స్ చేయండి.

### వారంతట వారే..



చిన్నపిల్లలకి ఏదైనా కొత్తగా చేయడం అంటే ఇంట్రెస్ట్‌గా ఉంటుంది. సో, అలాంటి పిల్లల్ని వారికి వారే తినేలా ఓ గిన్నెలో కలిపి పెట్టి స్పూన్ ఇవ్వండి. వారే తినేలా చూడండి. దీంతో వారు చక్కగా తింటారు. అదే విధంగా, పెద్దవారు తిన్నట్లుగా పిల్లలు తొందరగా తినలేరు. కాబట్టి, టైమ్ ఇవ్వండి. వారికి కొత్త రకాల ఫుడ్స్ తినడానికి జీర్ణమవ్వడానికి టైమ్ పడుతుంది. కాబట్టి, కాసేపు వెయిట్ చేయండి.



### తక్కువగా తియ్యగా ఉండే పదార్థాలు..



తీపి ఎక్కువగా ఉండే ఫుడ్స్ అంటే ప్రతి ఒక్కరికీ ఇష్టమే. కాబట్టి, పిల్లలు కూడా ఎక్కువగా అలాంటివాటిని ఇష్టపడుతూ తింటారు. కానీ, వారి ఆరోగ్యానికి ఇవి అంతగా మంచివి కావు. అందుకే, తక్కువగా తీపి ఉండే కూరగాయలు అంటే బ్రకోలీ, కాలీఫ్లవర్, పాలకూర వంటి కూరగాయలు ఇవ్వండి. వీటిలో పోషకాలు ఉంటాయి. ఆరోగ్యానికి కూడా మంచివి.

### వెరైటీగా ప్రయత్నించడం..



పిల్లలు ఫుడ్ తినకపోవడానికి మెయిన్ ముఖ్య కారణం. వారికి ఫుడ్ బోర్ కొట్టడం. అలాంటప్పుడు ఫుడ్‌ని ఎప్పుడు రొటీన్‌లా కాకుండా కొత్తగా ట్రై చేయాలి. వారు తినే ఫుడ్స్‌నే కొత్తకొత్త రెసిపీస్ ట్రై చేసి పెట్టి తినేలా చూడండి. దీంతో పిల్లలకి ఆ ఫుడ్ నచ్చి తినేందుకు ట్రై చేస్తారు. ఉదాహారణకి ఉగ్గు ఓ సారి బియ్యం రవ్వతో చేస్తే మరోసారి అందులో అరటిపండుని కలిపి ఇవ్వండి. ఇలా కొత్తగా ట్రై చేయండి. వారికి టేస్ట్ నచ్చి తింటారు.